ఒంటి కాలిపై నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళన

జనగామ చౌరస్తా, డిసెంబర్ 13 : సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ఆందోళన కొనసాగుతున్నది. నాలుగో రోజు శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు ఒంటి కాలిపై నిలబడి వినూత్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు. విద్యాశాఖలో ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరి నిరాహార దీక్షలకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ వేతనాలతో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ టైమ్ స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సురేందర్, జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి దయాకర్‌గౌడ్, కోశాధికారి గోలి రవీందర్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీలత, ఎండబట్ల శ్రీనివాస్, అన్నపూర్ణ, రాణి, సుకన్య, రజిత, సునీత, జ్ఞానానందం, వెంకటేశ్వర్లు, రాంచందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేశ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు విద్యార్థుల ఎంపిక

సంధ్య

వంశీ

ప్రణవితేజ

లింగాలఘనపురం, డిసెంబర్ 13 : అదిలాబాద్‌లో ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు జరిగే చెకుముకి రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థు లు ఎంపికయ్యారు. వీరిలో పదో తరగతి చదువుతున్న సీహెచ్ సంధ్యన, 9వ తరగతి చదువుతున్న వంశీ, 8వ తరగతి చదువుతున్న ప్రణవితేజ ఉన్నారు. ఈ సందర్భంగా వీరిని మోడల్‌స్కూల్ స్పెషలాఫీసర్ సునీత అభినందించారు.

17న జనగామలో జాబ్ మేళా

జనగామ చౌరస్తా, డిసెంబర్ 13 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 17న ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం మల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్, టీఎంఎఫ్ స్మార్ట్ ప్రాజెక్ట్ కంపెనీలో జనరల్ డ్యూటీ అసిస్టెంట్, హాస్పిటల్ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

పాపిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పాడిపరిశ్రమలో పాపిరెడ్డి సేవలు మరువలేనివి

లింగాలఘనపురం, డిసెంబర్ 13 : పాల ఉత్పత్తి పెంచడంలో మండలంలోని వనపర్తికి చెందిన జనగామ పాలశీతలీకరణ కేంద్రం మాజీ అధ్యక్షుడు మర్రి పాపిరెడ్డి అందించిన సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. శనివారం జనగామలోని పాలశీతలీకరణ కేంద్రంలో డెయిరీ డీడీ సత్యనారాయణ అధ్వర్యంలో మర్రి పాపిరెడ్డి 5వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలశీతలీకరణ కేంద్ర జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి పాపిరెడ్డి ఎంతగానో సేవలందించారని, దీంతో రోజుకు 40 వేల లీటర్లు పాలు వస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డైయిరీ మేనేజర్ హరికృష్ణ, పాలశీతలీకరణ కేంద్రం ఉపాధ్యక్షులు దామెర నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, డైరెక్టర్ రాజు, నాయకులు రాగం నారాయణ, సోమిరెడ్డి, లింగారెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

జనగామ చౌరస్తా, డిసెంబర్ 13 : జిల్లా కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు న్యాయ సేవాధికార సంస్థ జిల్లా చైర్మన్, జడ్జి రవీంద్రశర్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కక్షిదారులు క్రిమినల్, సివిల్, కుటుంబ తగాదా, డబ్బు రికవరీ, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్, చిట్‌ఫండ్, విద్యుత్ వంటి పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

యువకుడికి దేహశుద్ధి

జనగామ చౌరస్తా, డిసెంబర్ 13 : జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంటలో శుక్రవారం ఓ యువకుడికి దేహశుద్ధి జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. స్థానికంగా కూరగాయలు విక్రయించుకునే యువతితో ఇటీవల జనగామ మండలంలోని ఓ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు అమర్యాదగా మాట్లాడినట్లు పేర్కొన్నారు. దీంతో శుక్రవారం బతుకమ్మకుంటలో పలువురు పెద్ద మనుషుల సమక్షంలో యువతికి క్షమాపణ చెప్పించే క్రమంలో ఆమె తరపు కుటుంబ సభ్యులు యువకుడికి దేహశుద్ధి చేసినట్లు తెలిపారు.

అక్రమ కొనుగోళ్లపై చర్యలు తప్పవు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 13 : స్టేషన్ ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో దళారులు అక్రమ కొనుగోళ్లు చేపడితే చర్యలు తప్పవని మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు నష్ట పోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకూడదని, సీసీఐ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నెల రోజులుగా గ్రామాల్లో అక్రమంగా పత్తి కొను గోలు చేస్తున్న దళారుల వద్ద మార్కెట్ ఫీజు వసూలు చేస్తామ న్నారు. రైతులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకు రావాలని ఆయన కోరారు.

జనగామను మాదకద్రవ్యరహిత జిల్లాగా మార్చాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, డిసెంబర్ 13 : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని, మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో పయనించేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలోని రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఆటో స్టాండ్, వాటి చుట్టుపక్కల ఉండే షాపు నిర్వాహకులకు గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్ల వద్ద మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనార్థాలపై ప్రచార ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. డ్రగ్ టెస్ట్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, వర్ధన్నపేట ఏసీపీలు పార్థసారథి, భీమ్‌శర్మ, నర్సయ్య, డీఐఈవో జితేందర్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలి

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం జనగామ పట్టణంలోని 2వ, 20వ వార్డుల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. దరఖాస్తుదారులకు ఇంటి నిర్మాణం కోసం సొంత స్థలం ఉందా? ప్రస్తుతం ఉంటున్న ఇల్లు ఎవరిది? ఖాళీ స్థలం ఉంటే అది ఎక్కడ ఉంది, దానికి సంబంధించిన పత్రాలు ఉన్నాయా? అని పలువురిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారుల పూర్తి వివరాలను తప్పులు లేకుండా యాప్‌లో నమోదు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. సర్వే చేసే వార్డులకు సంబంధించి దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరామ్ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లో అభివృద్ధి పనులపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ లావణ్యాశిరీష్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 13 : స్థానిక వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిపై మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యాశిరీష్‌రెడ్డి శుక్రవారం పాలక వర్గంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ కార్యాలయం ఆవరణలో రోడ్ వైపు గల ఖాళీ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్, కార్యాలయంపై సమావేశ మందిరం నిర్మించాలని తీర్మానం చేశారు. గోదాములుపై రేకుల మరమ్మతులు, ట్రేడర్స్ కొనుగోలు నిర్వహించే షెడ్ పొడిగింపుపై పాలకమండలి చర్చించి తీర్మానం చేసింది. దీనిపై మార్కెటింగ్ శాఖ మంత్రితోపాటు స్థానిక ఎమ్మెల్యేకు ప్రతిపాదనలు పంపతామని మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యాశిరీష్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, సెక్రటరీ జన్ను భాస్కర్ పాల్గొన్నారు.

మార్కెట్ డైరెక్టర్ రాజీనామా ఆమోదం

మార్కెట్ డైరెక్టర్ కాసాని బొందయ్య రాజీనామాను పాలకమండలి ఆమోదించింది. మార్కెట్ చైర్మన్ పదవిని ఆశించిన బొందయ్యకు పదవి రాకపోవడంతో డైరెక్టర్‌గా అవకాశం లభించింది. ఈ నేపథ్యంలో తనకు డైరెక్టర్ పదవి ఇష్టం లేదంటూ ప్రమాణ స్వీకారానికి ముందే పదవికి రాజీనామా చేస్తూ లేఖ ఇచ్చారు.

19న ఎస్సీ వర్గీకరణ అమలుపై బహిరంగ విచారణ

జనగామ చౌరస్తా, డిసెంబర్ 13 : ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ ఈ నెల 19న హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో బహిరంగ విచారణ నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. షెడ్యూల్డ్ కులాల ఏ, బీ, సీ, డీ ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం జరిగే విచారణకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు. 19న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎస్సీ కులాల నాయకుల నుంచి వినతులు స్వీకరిస్తారని సూచించారు.

లక్ష్యానికనుగుణంగా గ్రామాల్లో మొక్కలు పెంచాలి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 13 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా మండలంలో లక్షకుపైగా మొక్కల పంపిణీ చేయాలని, ఇందుకనుగుణంగా నర్సరీల్లో మొక్కలు పెంచాలని ఎంపీడీవో విజయశ్రీ అన్నారు. శుక్రవారం మండలంలోని రంగరాయగూడెం నర్సరీలో బ్యాగ్ ఫిల్లింగ్‌ను ఆమె పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 1,34,300 మొక్కలు పంపిణీ చేసేందుకు కార్యాచరణ రూపొందించామని వివరించారు. ప్రజల కోరిక మేరకు పూలతోపాటు పండ్ల మొక్కలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ప్రేమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, మేట్ లావణ్య, వన ప్రేమికుడు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్యాగ్ ఫిల్లింగ్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయశ్రీ

శివునిపల్లి, హిమ్మత్‌నగర్ పాఠశాలల్లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న దాతలు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 13 : మండలంలోని శివునిపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు శుక్రవారం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రాజిరెడ్డి స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. పదో తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు అందజేశారు. రాజిరెడ్డి మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో రూ. 5 వేలు, 3 వేలు, 2 వేలు నగదు బహుమతి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కే రమేశ్, ఉపాధ్యాయులు గాజుల రవి, ఎం యాదగిరి, వసంత కుమారి, వీ రాధాకృష్ణ, ఫకీర్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు రోటరీ క్లబ్, దామెర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్, స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు. హెచ్ఎం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్ మాట్లాడుతూ స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. హెచ్ఎం మంగు జయ ప్రకాశ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యార నీలమ్మా సోమిరెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కురువెళ్ల రాజ్‌గోపాల్, కార్యదర్శి గంట వేణుగోపాల్, కోశాధికారి కృష్ణమోహన్, జాయింట్ సెక్రటరీ ముస్కు భాస్కర్‌రెడ్డి, దామెర ఫౌండేషన్ బాధ్యుడు దామెర ఉపేందర్ పాల్గొన్నారు.

భూకబ్జాలకు పాల్పడితే అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కలెక్టరేట్ ఏవో మన్సూరికి వినతిపత్రం ఇస్తున్న రైతులు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 13 : నర్మెట మండలం బొమ్మకూరు శివారులోని గిరిజన రైతుల భూములను కబ్జా చేసేందుకు అడవి కేశవాపూర్‌కు చెందిన కొందరు యత్నిస్తుందున ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పలువురు కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ ఏవో మన్సూరికి పలువురు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతు మాలోత్ కిషన్ మాట్లాడుతూ బొమ్మకూరు, అడవి కేశవాపూర్ గ్రామాలకు మధ్య ఉందని తెలిపారు. రైతులతో పాటు ప్రతిఒక్కరూ ఇదే మార్గంలో వెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో కొందరు నక్క దారిని కబ్జా చేసుకొని సమీపంలోని గిరిజన రైతుల భూముల నుంచి అక్రమంగా రోడ్డు వేసేందుకు ఏర్పాటు చేస్తున్నారన్నారు. భూకబ్జాకు పాల్పడే వారికి జనగామ మండలానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు సహకరిస్తున్నట్లు తెలిపారు. అయినా పోలీసులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతులు కనకయ్య, మాలోత్ రాజు, సీహెచ్ రాజు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

శ్రీకాంత్ (ఫైల్

దేవరుప్పుల, డిసెంబర్ 13: మండల కేంద్రం శివారు కొత్తవాడ సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది చింత ఉప్పలయ్య కుమారుడు చింత శ్రీకాంత్(26) గురువారం బైక్‌పై ధర్మాపురంలోని ఓ వివాహ వేడుకకు వెళ్లాడు. రాత్రి తిరిగి వస్తుండగా గంగదేవిగుడి సమీపంలోని తాటి చెట్టుకు ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలిని ఎస్సై సృజన్‌కుమార్ పరిశీలించారు. ఈ ఘటనతో దేవరుప్పులలో విషాదం నెలకొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా శ్రీకాంత్ మృతదేహానికి శుక్రవారం బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు నివాళుర్పించారు.

నూతన కార్యవర్గ సభ్యులతో మల్లేశ్

గొల్ల, కురుమ సంఘం పోచన్నపేట కార్యవర్గం ఎన్నిక

బచ్చన్నపేట, డిసెంబర్ 13 : మండలంలోని పోచన్నపేట గొల్ల, కురుమ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పరిదె మల్లేశ్, ప్రధాన కార్యదర్శిగా బోడ ఐలయ్య, ఉపాధ్యక్షులుగా నర్సింహులు, కోశాధికారిగా మంత్రి సిద్ధులు, కార్యవర్గ సభ్యులుగా తుప్పతి బాలయ్య, రెంట శ్రీనివాస్, బండి నాగేశ్, బడికె బాలసిద్ధులు, పోతుల చంద్రమౌళి, బాలరాజు, నరేశ్, సలహాదారులుగా చండీ, రాములు, లింగం , బాలరాజు, నర్సింహులు, సిద్ధయ్య, నవీన్, కిష్టయ్య ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు మల్లేశ్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని అన్నారు. గొల్ల, కురుమల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తానని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా కొనసాగాలి

అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

పెంబర్తిలో సర్వేను పరిశీలిస్తున్న పింకేశ్‌కుమార్

బండనాగారంలో సర్వే నిర్వహిస్తున్న అధికారులు

జనగామ రూరల్/బచ్చన్నపేట/లింగాలఘనపు రం/స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్, డిసెంబర్13 : గ్రామాల్లో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రకియను జాగ్రత్తగా, పారదర్శకంగా నమోదు చేయాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం జనగామ మండలం పెం బర్తి, జిల్లా కేంద్రంలోని ధర్మకంచలోని మీనీ స్టేడియంలో జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. సర్వేయర్లు సర్వే చేస్తున్న తీరు, దరఖాస్తుదారుల వివరాలను అన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని క్షుణ్ణంగా తెలుసుకున్నారు. పింకేశ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల సర్వే వివరాల నమోదులో ఎలాంటి నిర్లక్యం ఉండొద్దని, ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించాలని తెలిపారు. దరఖాస్తుదారుల వివరాల సేకరణలో కచ్చితత్వం పాటించాలని సూచించారు. అపంతరం జిల్లా కేంద్రంలోని ధర్మకంచలోని మినీ స్టేడియంలో ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు జరిగే జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. క్రీడా కారులకు వసతులు కల్పించాలని, పారిశుధ్య నిర్వహణ బాగుండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ అడిషనల్ సీఈవో సరిత, డీవైఎస్‌వో వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్ పాల్గొన్నారు.బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభమైంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసిన వారి ఇళ్ల వద్దకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది వెళ్లి పరిశీలిస్తున్నారు. జాబితా ఆన్‌లైన్‌లో రావడంతో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ దరఖాస్తు దారుల ఇళ్లకు సంబంధించి ఫొటోలు తీస్తున్నారు. ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్లు లేని వారికి వాటి స్థానంలో ప్రాపర్టీ కింద ఇంటి, నల్లా పన్ను చెల్లించిన రశీదును పరిశీలించి ఫొటోలు దింపారు. ప్రతి రోజూ గ్రామాల్లో 50 ఇండ్ల వరకు సర్వే పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. లింగాలఘనపురం మండలం నెల్లుట్లలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జడ్పీ సీఈవో మాధురిషా పరిశీలించారు. సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి, సూపరింటెండెంట్ సీతారామ నాయుడు, పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని పలు గ్రా మాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి పరిశీలించారు. ఒక రోజు ముందే ఆయా గ్రామాల ప్రజలకు సమాచారం అందించి సర్వే చేపట్టాలని సిబ్బందికి సూచించారు. తప్పుడు సమాచారం లేకుండా చూడాలన్నారు. జఫర్‌గఢ్ మండలం ఒబులాపూర్, ముగ్ధుంతండాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.


దుండగులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు

అభివృద్ధిని ఓర్వలేకే శిలాఫలకాల ధ్వంసం

దుండగులపై చర్యలు తీసుకోవాలని ఠాణాలో బీఆర్ఎస్ శ్రేణుల ఫిర్యాదు

కిష్టాపురం తండాలో ధ్వంసమైన శిలాఫలకం

పాలకుర్తి, డిసెంబర్ 13: బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఎర్రబెల్లి దయాకర్‌రావు మండలంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొన్ని దుష్టశక్తులు శిలఫలాకాలను ధ్వంసం చేస్తున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. శుక్రవారం జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ మోహన్‌గాంధీనాయక్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డితో కలిసి మండలంలోని కిష్టపురం తండా, పెద్ద తండా(బీ), మైలారం గ్రామాల్లో పర్యటించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వేసిన అభివృద్ధి శిలఫలాకాలు ధ్వంసం కావడంతో పరిశీలించారు. దీనిపై వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ దుష్టశక్తులు అభివృద్ధి శిలఫలాకాలను ధ్వంసం చేసినా దయాకర్‌రావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటాడన్నారు. ధ్వంసానికి కారణమైన వారిని పోలీసులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, నాయకుల జరుపుల బాలునాయక్, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, ఎండీ మదార్, బానోత్ మహేందర్, బొడ గోవర్ధన్, లకావత్ నాగరాజు, మహేందర్‌రెడ్డి, నక్క నాగయ్య, కారుపోతుల వెంకటయ్య, పొన్నం యా కయ్య, బానోత్ సుందర్‌నాయక్, పొన్నం యాకయ్య పాల్గొన్నారు.

రెవెన